క్లుప్తంగా

దేవస్థాన భూమిలో చెట్ల నరికివేత

పోలీసులకు ఈవో ఫిర్యాదు



చెట్లు నరికిన దేవస్థానం భూమిని పరిశీలిస్తున్న ఈఓ శరణ్య



నరికిన వేపచెట్టు

నల్లజర్ల: పోతవరం గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం భూమిలోని చెట్లను ఓ ప్రబుద్ధుడు నరికి తరలించుకుపోయాడు. ఆ వివరాలను ఆ దేవస్థానం ఈఓ మద్దిరాల శరణ్య ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఈ ఆలయానికి చెందిన 12.56 ఎకరాల భూమి సాగు హక్కులను ఈ ఏడాది ఏలేటి రామశేషగిరి అనే రైతు వేలంలో పాడుకున్నాడు. ఈ మొత్తం భూమిలోని ఐదెకరాల భూమిని రామశేషగిరి మరో రైతు ఏలేటి వీరవెంకట సత్యనారాయణకు సబ్ లీజుకు ఇచ్చాడు. సబ్ లీజుకు తీసుకున్న పొలం పరిసరాలను శుభ్రం చేసే క్రమంలో వీరవెంకట సత్యనారాయణ అందులో ఉన్న రెండు వేప చెట్లను పూర్తిగాను, మరో ఆరు వేప చెట్లను పాక్షికంగాను నరి కేసి వచ్చిన కలపను అక్కడి నుంచి తరలించుకుపోయాడు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు ఈఓకు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతాన్ని సందర్శించిన ఈవో శరణ్య చెట్లను నరికినట్టు గుర్తించారు. దీనిపై సంబంధిత ఇద్దరు రైతులను విచారించగా తమకేమీ తెలియదని రాత్రి వేళలో ఎవరో వచ్చి కొట్టేసి, తరలించుకుపోయి ఉంటారని చెబుతున్నారు. దీనిపై ఈఓ శరణ్య నల్లజర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేడు తాళ్లపూడిలో మెగా రక్తదాన శిబిరం

తాళ్లపూడి: గాంధీ జయంతి సందర్భంగా సోమవారం తాళ్లపూడిలోని సొలస దమయంతి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరం సాయంత్రం నాలుగు గంటల వరకూ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. మానవత, నందన ఫౌండేషన్, జనహిత సేవాసమితి, దేవోక్తి సోషల్ సర్వీస్, తాళ్లపూడి ప్రెస్‌క్లబ్‌ల తోడ్పాటుతో రాజమహేంద్రవరానికి చెందిన జక్కంపూడి రామ్మోహనరావు బ్లడ్ బ్యాంక్ వారు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

ఆకట్టుకున్న చంద్రయాన్-3 నమూనా ప్రాజెక్ట్



చంద్రయాన్-3 ప్రాజెక్ట్ పని తీరును విద్యార్థులకు వివరిస్తున్న టీచర్ కుసుమ

ఉండ్రాజవరం: పాఠాలు సులభంగా అర్థం కావడానికి బోధనోపకరణాలు ఎంతోగానో దోహదపడతాయి ఉపాధ్యాయురాలు పులి కుసుమ అన్నారు. కాల్దారి నంబర్-3 ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కుసుమ బోధనోపకరణాల సాయంతో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తుంటారు. ఇటీవల ఇస్రో శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్-3 వర్కింగ్ మోడల్‌ను ఆమె రూపొందించారు. ఆ నమూనా ప్రాజెక్ట్‌కు రిమోట్ కంట్రోల్‌ను కూడా ఆమె ఏర్పాటు చేశారు. దాంతో ఆ పరికరం నేలపై నుంచి పైకి ఎగరడాన్ని ఆ పాఠశాల విద్యార్థులు ఆశ్చర్యంగా తిలకించారు.

వృద్ధులను ఆదరిద్దాం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పలుచోట్ల అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం
- సీనియర్ సిటిజన్లకు సన్మానం



నిడదవోలులో వృద్ధులను సత్కరించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు : సమాజంలో నిరాదరణకు గురవుతున్న వృద్ధులను ఆదరించాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. ఆదివారం వృద్ధుల దినోత్సవం సందర్భంగా 80 ఏళ్ల వయసు పైబడిన 12 మంది వృద్ధులను ఆయన ఘనంగా సత్కరించారు. సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బీసీ కమ్యూనిటీ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆ సంఘాధ్యక్షుడు అడపా సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధుల నుంచి మనం ఎన్నో విషయాలను నేర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, కొండా నిర్మల, మదన్మోహన్‌రెడ్డి, కళ్యాణ దుర్గారావు, గొన్నాబత్తుల రామారావు, పొన్నా సుబ్రహ్మణ్య శర్మ, కొత్తపల్లి నాగేశ్వరరావు, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, దారపురెడ్డి సూర్యచంద్రరావు, అద్దాల పెద దుర్గారావు, బొక్క వెంకటేశ్వరరావు, కొండ నాగమణి, కొత్తపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొవ్వూరు తహసీల్దార్ కార్యాలయంలో..

కొవ్వూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం సీనియర్ సిటిజన్లను సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు, యువతలో చైతన్యం నింపేందుకు 80 ఏళ్లు పైబడిన ఓటర్లను సన్మానించామన్నారు. ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ జీహెచ్‌వీ దేవి, ఆర్ఐ బి. విశ్వేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ కేవీవీ రామకృష్ణ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు ఆర్డీవో కార్యాలయం సమీపంలోని పార్కులో తహసీల్దార్ నాగరాజు, సిబ్బంది శ్రమదానం చేశారు. గుర్రం జాషువా విగ్రహం పరిసరాలను శుభ్రం చేశారు.



కొవ్వూరులో సీనియర్ సిటిజన్ల సత్కారంలో తహసీల్దార్ నాగరాజు నాయక్

తాళ్లపూడి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలోని సీనియర్ ఓటర్లను సత్కరించారు. ప్రక్కిలంకలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, ఏఎస్‌వో జె. వెంకటేశ్వరరావు, యాళ్ల బాబురావు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కోడూరికి సత్కారం



మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కొవ్వూరు: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణను లయన్స్ క్లబ్ సభ్యుడు ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు కలగర వెంకట్రావు, కార్యదర్శి పెనుమాక జయరాజు, కోశాధికారి ఉప్పులూరి రామకృష్ణ, సభ్యులు యనమదల సుబ్రహ్మణ్యం, కంఠమణి రామకిషోర్, ఎండీ హుస్సేన్, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, మద్దిపాటి సత్యనారాయణ, సూరపనేని సోమయ్య పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: పాలంగి, చివటం, తాడిపర్రు, దమ్మెన్ను గ్రామాల్లో వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల సచివాలయాల వద్ద 80 ఏళ్ల వయసు పైబడిన సీనియర్ ఓటర్లకు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమాలోంల ఎంపీడీవో గాదిరాజు రామకృష్ణంరాజు, ఈవోపీఆర్డీ జేడీపీ ప్రసాద్, కార్యదర్శులు హసన్ జానీ, పి.సత్యనారాయణ, కె.కృష్ణవేణి, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పాలనతో సంతోషంగా ప్రజలు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- ఉనకరమిల్లిలో గడప గడపకూ..



ఉనకరమిల్లిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని ఉనకరమిల్లిలో ఆదివారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు తిరుమలశెట్టి అయ్యప్ప, పార్టీ నాయకులు పోలిరెడ్డి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, గ్రామంలో నాలుగున్నరేళ్లుగా చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అలాగే సంక్షేమ పథకాలను వివరించే బుక్‌లెట్‌లను ప్రజలకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉనకరమిల్లిలో ప్రధానమైన డ్రైన్ సమస్య పరిష్కరించడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, మాజీ ఎంపీపీ మన్యం సూరిబాబు, సొసైటీ అధ్యక్షులు గుంటుపల్లి కృష్ణమూర్తి, యాళ్ల రామారావు, ఎంపీటీసీ సభ్యుడు పెనుగుర్తి రాము, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భారీగా అన్న సమారాధనలు

చాగల్లు: గణపతి నవరాత్ర ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం చాగల్లులో భారీఎత్తున అన్న సమారాధన జరిగింది. సుమారు 10 వేల మంది భక్తులు స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించినట్టు నిర్వాహకులు తెలిపారు. తెలగా సంఘం వినాయక ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏర్పాట్లను మాజీ సర్పంచ్ గండ్రోతు సురేంద్రకుమార్, వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు జుట్టా కొండలరావు, గండ్రోతు సూర్యనారాయణ, దాసరి కృష్ణ తెలగా సంఘం పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అలాగే బ్రాహ్మణగూడెం తెలగా సంఘం వినాయకుడి గుడి వద్ద కూడా అన్న సమారాధన నిర్వహించారు. ఎస్ ముప్పవరం, గరప్పాడు, దారవరం గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు 8 మంది ఎంపిక



ధర్మవరం హైస్కూల్ నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు



మార్కొండపాడు హైస్కూల్ నుంచి ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

కొవ్వూరు: రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్- 14, అండర్- 17 వాలీబాల్ పోటీలకు కొవ్వూరు నియోజవర్గానికి చెందిన ఎనిమిది మంది బాలబాలికలు ఎంపికయ్యారు. ఏపీ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం పెదతాడేపల్లిలో నిర్వహించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థాయి స్కూల్‌గేమ్స్ ఎంపిక పోటీల్లో వారు సత్తా చాటి రాష్ట్ర జట్లకు ఎంపికయ్యారు. కొవ్వూరు మండలంలోని ధర్మవరం జెడ్పీ హైస్కూల్ టెన్త్ విద్యార్థి ముప్పిడి మహేష్ అండర్ -17 బాలుర వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. అదే పాఠశాల టెన్త్ విద్యార్థిని జొన్నకూటి రిషిత అండర్-17 రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికై ందని ఆ పాఠశాల హెచ్‌ఎం కర్రి జయ ఆదిలక్ష్మి తెలిపారు. అలాగే అండర్-14 వాలీబాల్ జట్టుకు ఇదే పాఠశాలకు చెందిన కడియం మహాశ్రీలక్ష్మి ఎంపికై ంది. త్వరలో చిత్తూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జట్ల తరఫున వారు ఆడతారన్నారు. అలాగే అండర్-14 విభాగంలో కొవ్వూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన యు.ప్రవీణ్ కూడా రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం ఆర్.పద్మశ్రీ తెలిపారు.

మార్కొండపాడు హైస్కూల్ నుంచి నలుగురు..

చాగల్లు: మండలంలోని మార్కొండపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులైన జె.మౌనిక, ఎ.సుమ, కె.జయశ్రీ, ఎస్. శ్రీలక్ష్మిలు అండర్-14, అండర్ -17 స్కూల్‌గేమ్స్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని ఆ పాఠశాల హెచ్‌ఎం టి.శ్రీనివాస్ తెలిపారు. ఈ నలుగురు విద్యార్థినులను, వ్యాయమోపాధ్యాయుడు లెనిన్‌బాబును హెచ్‌ఎం, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెదపాటి చంటిబాబు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పేదింటి చదువుల తల్లి వైద్యానికి అండగా..

- రూ.45 వేలు అందజేసిన అన్నదేవరపేట వాసులు

సాక్షి ఇంపాక్ట్



అన్నదేవరపేటలో సుజిత తల్లికి నగదు అందిస్తున్న అరుంధతీ యూత్ సభ్యులు

తాళ్లపూడి: తీవ్ర అనారోగ్యంతో అపస్మారక స్థితికి చేరుకుని ప్రస్తుతం రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చదువుల తల్లి కొలూరి సుజిత వైద్యానికి ఆపన్నులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేస్తున్నారు. మండలంలోని అన్నదేవరపేటకు చెందిన ఇంటర్ విద్యార్థిని సుజిత తలలో ఏర్పడిన అనారోగ్య సమస్య వల్ల ప్రస్తుతం కోమాలో ఉన్న విషయం తెలిసిందే. దీనిపై గత నెల 29వ తేదీ ×సాక్షి¥ జిల్లా ఎడిషన్‌లో × పేదింటి చదువుల తల్లికి పెద్ద కష్టం¥ శీర్షికతో వార్త ప్రచురితం అయిన విషయం తెలిసిందే. ఆ వార్తకు స్పందించిన అన్నదేవరపేటలోని అరుంధతీ నగర్ వాసులు ఆమె వైద్యానికి రూ.25 వేల ఆర్థికసాయం చేశారు. తోటి వారు ఆపదలో ఉంటే ఆదుకోవడం తమ విధి అని ఆ ప్రాంతవాసి, వైఎస్సార్ సీపీ నాయకుడు నూతంగా సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతీ యూత్ సభ్యులు కవులూరి సురేష్, దొండపాటి రవి, కండెల్లి చినరాజు, అయినపర్తి రత్నబాబు, కొరుకొల్లు నాగేంద్ర, చిడిపి రమేష్, చల్లా రాజారావు, కాలేబు తదితరులు పాల్గొన్నారు. అలాగే అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షుడు పోశిన శ్రీకృష్ణదేవరాయులు కుమారుడైన నాగార్జున రూ.15 వేల ఆర్థిక సాయం చేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యువ నాయకులు పప్పొప్పుల నాని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలను సుజిత తల్లికి అందజేశారు.

కళలను ప్రోత్సహించడం అభినందనీయం



చాగల్లు తెలగా సంఘం వినాయకుడి గుడి వద్ద జక్కంపూడి రాజాకు సన్మానం

చాగల్లు: ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా చాగల్లు వాసులు ప్రజల్లో భక్తి భావాలను పెంపొందించడమే గాకుండా కళలను ప్రోత్సహిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కొనియాడారు. గణపతి నవరాత్ర మహోత్సవాల ముగింపులో భాగంగా చాగల్లులోని తెలగా సంఘం వినాయకుడి గుడి వద్ద ఆదివారం భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జక్కంపూడి రాజా వినాయకుడిని దర్శించుకుని పూజలు చేశారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాజాను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గండ్రోతు సురేంద్రకుమార్, ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, పార్టీ మండల శాఖ గౌరవాధ్యక్షుడు జుట్టా కొండలరావు, పిండి మంగరాజు, తెలగా సంఘం పెద్దలు పాల్గొన్నారు. ఊనగట్లలో తెలగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్ర వేడుకల్లో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజాను ఉత్సవ కమిటీ ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా జరిగిన సభలో రాజా మాట్లాడారు.ఎంతో వైభవంగా ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

నిడదవోలు: వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 50 మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు, అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, కార్యదర్శి గుంటుపల్లి శివకుమార్, కోశాధికారి కాళ్ల రాంబాబు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో తాళ్లపూడి ఎంపీపీ

తాళ్లపూడి: సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు ఆదివారం పాల్గొన్నారు. మంత్రి తానేటి వనిత ఆదేశాల మేరకు మండలంలోని మలకపల్లి, ప్రక్కిలంక, పెద్దేవం, తిగురుమెట్ట, పైడిమెట్ట గ్రామాల్లో వలంటీర్లు, గృహ సారథులు, సర్పంచులు, వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులతో పాటు ఎంపీపీ పోసిరాజు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.అలాగే వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ప్రక్కిలంకలో వైఎస్సార్ సీపీ నాయకులు యాళ్ల బాబురావు, ముళ్ల పోశిబాబు తదితరులు పాల్గొన్నారు.

పెనకనమెట్ట సావరంలో..

కొవ్వూరు: డీసీసీబీ డైరెక్టర్ బండి లక్ష్మీనారాయణమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు దంపతులు ఆదివారం మండలంలోని పెనకనమెట్ట సావరంలో సామాజిక పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. పార్టీ ఆదేశాల మేరకు ఇంటింటికీ పార్టీ స్టిక్కర్‌లు అతికించినట్టు వారు తెలిపారు. పార్టీ నాయకులు అబ్బిసెట్టి వెంకటేశ్వరరావు, ఇంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సత్య శోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవం

నిడదవోలు: సత్య శోధక్ సమాజ్ 151వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం పట్టణంలోని ఇందిరానగర్‌లో నిర్వహించారు. అభ్యుదయ పెయింటర్స్ అండ్ కళాకారుల యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పెయింటర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రవ్వ సురేష్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే మూఢ నమ్మకాలకు, వివక్షకు వ్యతిరేకంగా పోరాడారన్నారు.

ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మకుమార్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో కులమతాల పేరిట అణిచివేత, స్త్రీ విద్య నిషేధం, బాల్య వివాహాలను సమాజం నుంచి పారదోలేందుకు సత్యశోధక్ సమాజ్ స్థాపించారన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుంటు సూరిబాబు, యెలగాడ రాజ్‌పాల్, యాదాల ప్రసన్న, చైతన్య ,యాదాల రమణ, మహేష్ , జగదీష్, పాలంగి చంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లిన యువకుడి అదృశ్యం

కొవ్వూరు: మద్దూరులంకకు చెందిన షణ్ముఖ బాలు అనే యువకుడు అదృశ్యమయ్యాడు. రూరల్ ఎస్సై జి.సతీష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గోదావరి నదిలో చేపల వేటకు వెళుతున్నట్టు బాలు ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో చెప్పి బయలు దేరాడు. అతడు తిరిగి ఇంటికి రాకపోవడంతో వరసకు సోదరి అయ్యే పీతల ఆశాలత ఆదివారం సాయంత్రం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలు ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తోందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. బాలు గోదావరిలో గల్లంతై ఉంటాడని భావిస్తున్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A. 853/2022 in O.S. 418/2022

Between:
Kovvuri Sandeep Kumar Reddy .....Plaintiff
And :
Vogireddy Varalakshmi .....Defendant
To,
Vogireddy Varalakshmi, W/o. V.Satyanarayana Reddy, Hindu, aged 43 years, residing at D.No. 7-668, Duplex House, 7th Block, Gurram Gothi Puntha Veedhi, Anaparthi, E.G. District

పబ్లికేషన్ (ప్రకటన)

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయ్యి ఉన్నారు. మీరు పైన తెలిపిన వాది వద్ద నుండి గతంలో కొంత సొమ్ము తీసుకొనియున్నారు. సదరు సొమ్ము మీరు సక్రమంగా చెల్లించకపోవడం వలన సదరు పైన తెలిపిన వాది మీపై పైన తెలిపిన కోర్టులో మీ వద్ద నుండి వారియొక్క డబ్బులు రాబట్టుట కోసం పైన తెలిపిన కేసును దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీపై ఎన్నిసార్లు నోటీసు పంపినను మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీపై పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు యిచ్చుటకు ఆర్డరు చేసి యున్నందున, మీరు తే: 10-11-2023దిన సదరు కోర్టువారి ముందు ఉదయం 10:30 గం॥లకు వ్యక్తిగతంగా గాని, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా గాని హాజరయ్యి మీకు గల వాదోపవాదనలు మరియు ఆక్షేపణలు అభ్యంతరాలు తెలియపరచుకోవలసిందిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము జరుపబడును.

విశాఖపట్నం
తేది: 30-09-2023

Koduri Sreenivasa Rao
Advocate
S-2, Bharat Apartments,
Behind Rythu Bazaar,
Seethammadhara,
Visakhapatnam -13

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 418/2022

Between:
Kovvuri Sandeep Kumar Reddy .....Plaintiff
And :
Vogireddy Varalakshmi .....Defendant
To,
Vogireddy Varalakshmi, W/o. V.Satyanarayana Reddy, Hindu, aged 43 years, residing at D.No. 7-668, Duplex House, 7th Block, Gurram Gothi Puntha Veedhi, Anaparthi, E.G. District

పబ్లికేషన్ (ప్రకటన)

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయ్యి ఉన్నారు. మీరు పైన తెలిపిన వాది వద్ద నుండి గతంలో కొంత సొమ్ము తీసుకొనియున్నారు. సదరు సొమ్ము మీరు సక్రమంగా చెల్లించకపోవడం వలన సదరు పైన తెలిపిన వాది మీపై పైన తెలిపిన కోర్టులో మీ వద్ద నుండి వారియొక్క డబ్బులు రాబట్టుట కోసం పైన తెలిపిన కేసును దాఖలు చేసియున్నారు. సదరు కేసులో మీపై ఎన్నిసార్లు నోటీసు పంపినను మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీపై పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు యిచ్చుటకు ఆర్డరు చేసి యున్నందున, మీరు తే: 10-11-23 దిన సదరు కోర్టువారి ముందు ఉదయం 10:30 గం॥లకు వ్యక్తిగతంగా గాని, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా గాని హాజరయ్యి మీకు గల వాదోపవాదనలు మరియు ఆక్షేపణలు అభ్యంతరాలు తెలియపరచుకోవలసిందిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము జరుపబడును.

విశాఖపట్నం
తేది: 30-09-2023

Koduri Sreenivasa Rao
Advocate
S-2, Bharat Apartments,
Behind Rythu Bazaar,
Seethammadhara,
Visakhapatnam -13

ముమ్మరంగా స్వచ్ఛతా హి సేవలు



దేవరపల్లిలో రోడ్లను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



చాగల్లులో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవలు



కొవ్వూరు ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న చైర్ పర్సన్ రత్నకుమారి,కమిషనర్ శ్రీకాంత్ తదితరులు

- రోడ్లను శుభ్రం చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పొగాకు బోర్డు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

దేవరపల్లి: గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద రోడ్లు, పరిసరాలను శుభ్రం చేసి, శ్రమదానం చేశారు. దేవరపల్లి పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, సర్పంచ్ కడిమి వీరకుమారి పాల్గొని రోడ్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కవల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దుగ్గిన గంగాధర్, మండల సేవాదళ్ చైర్మన్ మాధవరపు వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.రవికిషోర్, పంచాయతీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పొగాకు బోర్డు ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద గల అంగన్వాడీ కేంద్రం వద్ద శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి జీఎల్‌కే ప్రసాద్ ఆధ్వర్యంలో మానవహారం చేశారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిడదవోలులో..

నిడదవోలు: పట్టణంలోని సంత మార్కెట్ ప్రాంగణంలో స్వచ్ఛతా హి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ కేవీ పద్మావతి తదితరులు చీపుర్లు పట్టి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకుడు మద్దిపాటి ఫణీంద్ర, శానిటర్ సూపర్‌వైజర్ సీహెచ్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు గుర్రం శాంతిశ్రీ , కొత్తపల్లి సుప్రియ, బిర్రె పార్వతి, గోపిరెడ్డి శ్రీనివాస్, అహ్మదున్నీషా బేగం , సచివాలయ శానిటరీ కార్యదర్శులు,పారిశుధ్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు

బస్టాండ్ ప్రాంగణంలో స్వచ్ఛతా హి

కొవ్వూరు: ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచగలిగితే ఆరోగ్య వంతమైన సమాజానికి కారకులం అవుతామని మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి అన్నారు. స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. మున్సిపల్ పారిశుద్ధ్య, ఆర్టీసీ కార్మికులు, ఆర్టీసీ సిబ్బంది కలిసి శ్రమదానం చేశారు. ప్రాంగణంలోని వ్యర్థాలను, పిచ్చి మొక్కలను తొలగించే పనుల్లో మున్సిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి స్వయంగా పాల్గొన్నారు. కార్మికులతో పాటు కలిసి కొద్దిసేపు ఆమె శ్రమదానం చేశారు. మునిసిపల్ కమిషనర్ బి. శ్రీకాంత్, ఆర్టీసీ డిపో మేనేజర్ వైవీవీఎస్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు ముగ్గురూ కార్మికులతో కలిసి చీపుర్లు పట్టుకుని ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడంలో భాగస్వాములయ్యారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

చాగల్లు: నిత్య జీవనంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో బి.రాంప్రసాద్ అన్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల వద్ద స్వచ్ఛతా హి కార్యక్రమం నిర్వహించారు. చాగల్లు పంచాయతీ వద్ద ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొన్నారు. కార్యాలయం వద్ద ఇరువైపులా శ్రమదానంతో శుభ్రం చేశారు నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి , ఎంపీటీసీ సభ్యుడు ఎస్‌కే పాషా, బొర్రా రజనీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎల్. రవికుమార్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.